సిరికి స్వామినాయుడుకి గురజాడ కవితా పురస్కారం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : గురజాడ సాంస్కృతిక సమాఖ్య నిర్వహిస్తున్న సాహితీ చైతన్యోత్సవంలో భాగంగా ప్రముఖకవి సిరికి స్వామి నాయుడుకు గురజాడ ఉత్తమ కవితా పురస్కారం ప్రకటించినట్టు నవసాహితీ చెన్నై సంస్థ ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ తెలియ జేశారు. ఈ పురస్కారాన్ని ఆయనకు విజయ నగరంలో ఈనెల 30న గురజాడ వర్ధంతి సభలో అందజేయ నున్నారు. సిరికి స్వామినాయుడు కళింగాంధ్ర అస్తిత్వ నేపథ్యంలో యిప్పటికే మంచిదివ్వ, మట్టిరంగు బొమ్మలు, శతర వంటి కవితా సంపుటాలు వెలువరించారు. ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు, ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు, రంగినేని ఎల్లమ్మ సాహితీ పురస్కారం, నూతలపాటి సాహిత్య పురస్కారం వంటి పలు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల ప్రముఖ రచయిత గంటేడ గౌరునాయుడు, స్నేహ కళాసాహితి సభ్యులు అభినందనలు తెలియజేశారు.

రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని ధాన్యం కొనుగోలును రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలుచేసే చర్యలు అధికార యంత్రాంగం చేపట్టాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం రామవరం పంచాయతీలో రామవరంలో రైతులుతో రైతు సంఘం నాయకులు కేంద్రానికి వెళితే రైతు భరోసా కేంద్రం తాళాలు వేసి ఉందని తెలిపారు.అలాగే రెడ్డివానివలసలో ముగ్గురు రైతులతో ధాన్యం లారీ ఎక్కించి ఇప్పటికి కూడా తీసుకెళ్లకుండా ఆరు బయట నుండి పోయిందన్నారు. ఉన్నతాధికారులకు సమాచారాన్ని తెలియజేశామని, వాస్తవాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నేతలు బంటు దాసు, రెడ్డి లక్ష్మీనాయుడు, రెడ్డి రమణమూర్తి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో నాలుగు మేక పిల్లలు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : సాధారణంగా మేక ఒక కాన్పులో రెండు లేదా మూడు పిల్లలు వేయడం చూస్తూ ఉంటాం. కానీ ఒకే కాన్పులో నాలుగు మేక పిల్లల వేయడం చాలా అరుదైన సంఘటన. ఈ విచిత్ర సంఘటన చినమేరంగి గ్రామంలోని దళితవాడలో చోటుచేసుకుంది మీసాల రవి (జాన్) కు చెందిన ఒక మేక గురువారం ఉదయం నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. అయితే వీటిని పలువురు ఆశ్చర్యంగా చూస్తున్నారు ఈ నాలుగు మేకపిల్లలు ఆరోగ్యంగానే ఉండటం గమనార్హం. దీనిపై మండల పశు వైద్య గారి డాక్టర్ నందివాడ మణికుమార్ బాబు వివరణ కోరగా ఒకే కాన్పులో నాలుగు పిల్లలకు జన్మనివ్వడం చాలా అరుదు. దీనికి కారణం జన్యుపరమైన అంశమైన అవవచ్చు లేదా తల్లి మేక వయస్సు మరియు కాన్పుల సంఖ్య బట్టి ఉంటుంది. పోషణ మరియు ఆహారం హార్మోన్ ప్రభావం కావచ్చని అన్నారు ప్రస్తుతం వాటికి సరైన పోషకాహారం అందేలా చూసుకోవాలని ఆయన సూచించారు

సుస్థిరమైన జీవన ఉపాధి ఉండాలి : డిఆర్డిఏ పిడి సుధారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : సుస్థిరమైన జీవన ఉపాధి విధానాన్ని ఏర్పాటు చేసుకొని, మహిళా సంఘాలు మరింత ఆర్థిక స్వాలంబన సాధించాలని డిఆర్డిఏ పిడి ఎం. సుధారాణి సూచించారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో గురువారం జరిగిన మహిళా సంఘాల వార్షిక ప్రణాళిక బడ్జెట్ను రూపొందించారు. నయా చేతన్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శిక్షణను ఉద్దేశించి పలు అంశాలను మహిళా సంఘ సభ్యులకు పిడి వివరించారు. ఆ గ్రామంలో ఉన్నటువంటి అన్ని రకాల డిపార్ట్మెంట్లు ,నాలుగు మండలాల సిబ్బంది, మండలం సిబ్బంది ,వివోఏలు, గోపాలపురం మహిళా సంఘ సభ్యులు ,సర్పంచ్ హాజరయ్యారు. రాబోయే సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక, మార్పు అంశాలు 8 కూడా ఆరోగ్యము విద్య వ్యవసాయము సాంఘిక భద్రత జీవనోపాధి నైపుణ్యాలు పెంపుదల ఆస్తుల కల్పన గురించి పీడి సుధారాణి క్షుణ్ణంగా వివరించారు. పార్వతీపురం డిపిఎమ్స్ ప్రత్యేక అతిథులుగా హాజరు కావడం జరిగింది. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా తయారు కావాలని, సుస్థిరమైన జీవనోపాజి ఎంచుకోవాలని, వారికి కావలసిన రుణాలు అందించడమే భాగంగా ఈ రూపు కల్పన జరుగుతుందని అన్నారు.

ఐటిడిఏ అధికారుల అభియోగాలపై పిలిమినరీ విచారణ

ఎంక్వయిరీ అధికారి ట్రైకార్ ఎండి మణికుమార్

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏలో సీఆర్టీ ఉద్యోగులను అక్రమంగా పర్మినెంట్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మరియు పాఠశాలలో కిటికీలకు దోమల మెస్సలు, మరియు పాఠశాలలో త్రాగునీరు ఆర్ వో ప్లాంట్లు మరమ్మతులకు సంబంధించి నిధుల దుర్వినియోగంపై శ్రీకాకుళం దళిత సంఘాలకు నాయకులు ప్రభుత్వానికి ఇచ్చిన ఫిర్యాదుపై గురువారం విచారణ అధికారి ట్రైకర్ ఎండి మణికుమార్ ఐటిడిఏ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులపై విచారణ చేపట్టారు. విచారణకు దళిత సంఘాల నాయకులు హాజరవుకపోవడంతో వారు తమకు కలిసే విధంగా సమాచారం అందిస్తావని విచారణ అధికారి తెలిపారు. ప్రతి అధికారిపై 7 నుంచి 11 అభియోగాలు దళిత సంఘాలు చేసిన ఫిర్యాదులో ఉన్నాయని, వీటన్నింటిపై తగిన సాక్షాలు పేపర్ మూలన ఉంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అనంతరం గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు విచారణ అధికారిని వచ్చి కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు.ఈ విచారణకు హాజరైన అధికారులు ఏపీవో చిన్నబాబు, డిడి అన్నదొర, ట్రైబల్ వెల్ఫేర్ సూపర్డెంట్ దేశ్ ఇచ్చిన స్టేట్మెంట్ను పేపర్లో పొందుపరిచి ఆన్ లైన్ ద్వారా తమ కార్యాలయంకు పంపాలని తెలిపారు.

ఆకుల కర్రీ పాయింట్‌పై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ దాడి

కలర్, టేస్టింగ్ సాల్టలతో వంట చేస్తున్నట్లు గుర్తింపు

విశాలాంధ్ర-సాలూరు : పట్టణంలో చేబోలు వారి వీధిలో ఉండే ఆకుల వారి శ్రీ వాసవి కేటరింగ్ మరియు కర్రీ కేంద్రం పై ఆహార భద్రతా అధికారి దాడి చేసారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలను వినియోగిస్తున్నట్లు గుర్తించి హెచ్చరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ పరిధిలో కర్రీ కేంద్రాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఇబ్బడి ముబ్బడిగా వెలిశాయి. జాతీయ రహదారి, వన్ వే ట్రాఫిక్ రోడ్డులో పలు కేంద్రాలు ఉండగా, వాటిలో కొన్ని షాపుల యజమానులు ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. కనీస ఆహార భద్రత నియమాలు పాటించటం లేదు. ఈ మేరకు సమాచారం అందుకున్న జిల్లా ఆహార పరిశీలన అధికారి(ఫుడ్ ఇన్స్పెక్టర్) వినోద్ కుమార్ గురు వారం ఉదయం సాలూరు వచ్చి ఆకుల వారి వాసవీ కేటరింగ్ అండ్ కర్రీ పాయింట్ కి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంటకాల్లో వినియోగించ కూడని టేస్టింగ్ సాల్ట్ తో పాటు కొన్ని రకాల రంగుల(కలర్స్)ను గుర్తించారు. వాటిని ఎందుకు, వేటి కోసం వాడుతున్నారని కర్రీ పాయింట్ యజమాని పరమేశ్వరరావుని ప్రశ్నించగా, క్యాబేజీ పకోడి తయారీ కోసం వాడుతున్నట్లుగా యజమాని చెప్పారు. దీనితో ల్యాబ్ కి పంపేందుకు పలు రంగుల శాంపిల్స్ సేకరించారు. అలాగే అక్కడే ఉన్న టేస్టింగ్ సాల్ట్‌ను నేల పార బోస్తూ, ఇకపై వాటిని వాడవద్దని హెచ్చరించారు. అనంతరం ఫుడ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ విలేఖరులతో మాట్లాడారు. తాను జిల్లాకి వచ్చి రెండు నెలలు అయిందన్నారు. సాలూరు పట్టణంలో 14చోట్ల శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కి పంపించామన్నారు. వాటి ఫలితం వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు.

కంట్లో కారం కొట్టి పుస్తెలతాడు చోరీ...

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలం తూడి పాలమెట్ట గ్రామాల మధ్యలో నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళ కంట్లోకారాన్ని చల్లి ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడును తెంపుకొని వెళ్లిపోయిన ఘటన గురువారం ఆ ప్రాంతంలో కలంకలం సృష్టించింది సుమారు రెండు తులాలు పుస్తెలతాడును గుర్తుతెలియని వ్యక్తి తెంపుకొని పరార్ అయ్యాడు దీంతో వీరఘట్టం పోలీసులను బాధిత మహిళ ఆశ్రయించింది.

కురుపాం ఐసిడిఎస్ ప్రోజెక్టులో 33మందికి పదోన్నతి : సిడిపిఓ

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం ఐసిడిఎస్ ప్రోజెక్టు పరిధిలో మొత్తం 33 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలగా పదోన్నతి లభించిందని వారికి .శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యరాణి చేతులమీదుగా పదోన్నతి పత్రాలను అందజేయటం జరిగిందని సిడిపిఓ జి రజనీ దుర్గా తెలిపారు.జియమ్మవలస 7 గురు, కురుపాం లో 26 మంది కార్యకర్తలకు పదోన్నతులు వచ్చాయని ఈ కురుపాం ప్రోజెక్ట్ లో పదోన్నతి పోందిన 33మంది నుంచి అంగన్వాడీ కార్యకర్తలు గా జాయినింగ్ రిపోర్టు తీసుకోవడం జరుగుతుందని ప్రకటించారు.

తోటపల్లి ఐటిడిఎ పార్కు పున:ప్రారంభం

- కొత్తదనంతో తోటపల్లి ఐటిడిఎ పార్కు.....
- బోట్ రైడింగ్, ఫోటో, వీడియో షూట్ల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు
- పర్యాటకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి...
- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం/గరుగుబిల్లి : ఐటిడిఎ ఆధ్వర్యంలో పునరుద్ధరించబడిన తోటపల్లి పార్కు గురువారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే లక్ష్యంతో ఈ పార్కును కొత్తదనం ఉట్టిపడేలా, అన్ని హంగులతో దీన్ని పునరుద్ధరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డితో కలసి పార్కును లాంఛనంగా ప్రారంభించారు. ఐటిడిఎ కృషిని అభినందించారు. పార్కు పునరుద్ధరణ పనులను ఎప్పటికప్పుడు జేసీ పర్యవేక్షించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ?ముఖ్య అతిథులతో పాటు, జిల్లా అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పార్కు విశేషాలను పరిశీలించారు. ?అనంతరం ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ అనివార్య కారణాల వలన నిలిచిపోయిన బోట్ రైడింగ్ సదుపాయాన్ని ఈ రోజు నుంచి తిరిగి పునః ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే పార్కులో అనేక కొత్త సౌకర్యాలు, హంగులు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, సందర్శకులు తోటపల్లి బ్యారేజీ అందాలను వీక్షించడానికి, సెల్ఫీలు తీసుకోవడానికి వీలుగా ప్రత్యేకమైన వ్యూ పాయింట్స్ మరియు సెల్ఫీ స్పాట్‌లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా బీచ్ ఫీల్ వచ్చేలా ఏర్పాట్లు చేశారన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ ఈ పార్కును అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే కాకుండా ఫుడ్, డ్రింక్స్, వాటర్ వంటి ప్రాథమిక అవసరాల కోసం కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రీ వెడ్డింగ్ లేదా పిల్లల ఫోటో షూట్‌లు, ఇతర శుభ కార్యక్రమాల కోసం ఇక్కడే ఫోటోగ్రాఫర్ మరియు అవసరమైన ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ జిల్లా ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడ వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని, ఈ సౌందర్యాన్ని, బోట్ రైడింగ్ మరియు ఫోటో షూట్ సదుపాయాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటపల్లి బ్యారేజ్ అందాలను తిలకించడానికి ఈ పార్కు ఒక చక్కటి గమ్యస్థానం అని వారు పేర్కొన్నారు. ఈ నూతన పార్కు స్థానిక ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు, ఉల్లాసంగా గడిపేందుకు ఒక చక్కటి వేదికగా ఉపయోగపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అరకు బోసుబెడ్డలో బినామీ రిసార్ట్స్ నిర్మాణం

- అధికారుల తీరుపై మండిపడుతున్న గిరిజనులు..
- రిసార్ట్స్‌ను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని డిమాండ్



విశాలాంధ్ర,అరకులోయ : మండలం మాడగడ పంచాయతీ బోసుబెడ్డ గ్రామంలో గిరిజన గ్రామ సమీపంలో మాడగడ వ్యూ పాయింట్ కు వెళ్లే రహదారికి ఆనుకొని జరుగుతున్న అక్రమ బినామీ రిసార్ట్స్, టెంట్లు నిర్మాణంపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని గిరిజనులు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న గిరిజన ప్రాంతాలలో గ్రామాల్లో అనుకోని అక్రమ భినామి రిసార్ట్స్ నిర్మాణం వలన అసాంఘిక కార్యక్రమాలు హెచ్చు మీరే అవకాశం ఉందని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి పేరుతో గిరిజనులను మభ్యపెట్టి వారి పేరు మీద మైదాన ప్రాంత వ్యక్తులు బినామీ అక్రమ రిసార్ట్స్, టెంట్లు నిర్మించి కోట్లకు పడగలెత్తు తున్నారని అటువంటి బినామీలకు రెవెన్యూ, పంచాయతీ ఇతర అధికారులు అండగా నిలుస్తుండడం విచారకరమని గిరి జనులు,ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు.తెల్లరేషన్ కార్డు కలిగిన గిరిజనుడికి కోట్ల రూపాయలతో రిసార్ట్స్ నిర్మించే శక్తి ఎక్కడ నుండి వస్తుందని వారంతా అంటున్నారు.ప్రశాంత వాతావరణనికి నిలయమైన గిరిజన పల్లె ప్రాంతంలో అశాంతిని కలిగించే విధంగా జరుగుతున్న బినామి అక్రమ రిసార్ట్స్, టెంట్లు నిర్మాణాలకు అధికారులు ఏ విధంగా అనుమతులు ఇస్తారని గిరివాసులు మండిపడుతున్నారు.అక్రమ బినామీ రిసార్ట్స్, టెంట్లు నిర్మాణం చేపడుతున్న వ్యక్తులు తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని చెబుతుండడం విడ్డూరంగా ఉందని గిరిజనులు అంటున్నారు. భూబదాలాయింపు చట్టం అమల్లో ఉన్న మన్యప్రాంతంలో బినామి అక్రమ రిసార్ట్స్ నిర్మాణాలకు అనుమతులు ఏ విధంగా ఇవ్వగలుగుతారని ప్రశ్నిస్తున్నారు. గిరిజన చట్టాలకు విరుద్ధంగా అక్రమ రిసార్ట్ నిర్మాణాలకు పంచాయతీ, రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇచ్చినట్లయితే అటువంటి అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు,గిరిజన సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బోసుబెడ్డ గ్రామ సమీపంలో జరుగుతున్న అక్రమ బినామీ రిసార్ట్స్ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న ప్రోత్సహించిన పంచాయతీ రెవిన్యూ అధికారులు ఎవరో జిల్లా అధికారులతో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులైతే నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని అలాగే అక్రమ బినామీ రిసార్ట్స్ ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రింతాడలో బోరు శంకుస్థాపన

విశాలాంధ్ర-జీకే వీధి : రింతాడ పంచాయతీ వర్మి కంపోస్ట్ కేంద్రం వద్ద మండల పరిషత్ నిధులతో రెండు లక్షల రూపాయల వ్యయంతో బోరు నిర్మాణం కు సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ,ఎంపీపీ బి కుమారి ఆధ్వర్యంలో బోరు నిర్మాణమునకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కంకిపాటి నారాయణ, కూటమి నాయకులు ,ఏఎంసీ డైరెక్టర్ చింతపల్లి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మొట్టడం శరభన్న దొర, టిడిపి సీనియర్ నాయకులు సాగిన రంగారావు, వైసిపి సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకట్రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-జీకే విధి : గూడెం కొత్త వీధి మండల పరిధిలో గల అన్ని గ్రామాలకు 33 కెవి చింతపల్లి పీడర్ నందు విద్యుత్తు లైన్లో మరమ్మతులు జరుపుటకు పనులు చేపట్టడం జరుగుతుంది. 29వ తేదీ శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది ఆయన తెలియజేశారు. జీకే వీధి మండల పరిధిలోగల అన్ని గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖతో సహకరించ వలసిందిగా ఆయన కోరారు.

మంత్రుల కమిటీ నిర్ణయం ప్రకారం గోమంగి మండలాన్ని ఏర్పాటు చేయాలి

జిసిసి రాష్ట్ర చైర్మన్ శ్రావణ్‌కుమార్‌కి గోమంగి మండల సాధన సమితి వినతి

విశాలాంధ్ర-పెదబయలు/పాడేరు : పెదబయలు మండలం గోమంగి పంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గోమంగి మండల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలాన్ని విభజించి గోమంగిని ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రులు కమిటీ ఈనెల 5వ తేదీన ఆమోదం తెలిపిన విషయం అందరికీ తెలిసిందేనని అయితే 25వ తేదీన మంత్రుల కమిటీ సమావేశంలో గోమంగి మండల కేంద్రం ఏర్పాటు విషయం ప్రస్తావన లేకపోవడం 13 పంచాయతీల ప్రజలు నిరాశకు గురయ్యారని అన్నారు గోమంగి మండలం ఏర్పాటుతోనే మారుమూల పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని, ఐదో తేదీన తీసుకున్న మంత్రుల కమిటీ నిర్ణయాన్ని యథావిధిగా కొనసాగించాలని జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు కిడారి శ్రావణ్ కుమార్ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గోమంగి మండల సాధన సమితి నాయకులు కూడా బొంజు బాబు, కొమ్మ అనంత పద్మనాభం, కూడా రాధాకృష్ణ, గల్లేలు రమేష్ బాబు, గంపరాయి రవి వర్మ, టిడిపి నాయకులు కర్ల అచ్చిబాబు, సతీష్ కుమార్, గోపాలం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం..

జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్..

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యమని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్ అన్నారు. మండలంలోని కిల్లో గుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల (ఇ. యం) కిలోగూడ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థినిలకు అందుతున్న వైద్య సేవలను ప్రధాన ఉపాధ్యాయురాలికి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 519 మంది విద్యార్థినిలు ఉండగా వారిలో ఇద్దరికి చర్మవ్యాధులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని లేదా క్లోరినేషన్ చేసిన నీటినే త్రాగాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిక్షణల ద్వారా, అధికారులకు, బీఎల్వోలకు అవగాహన కల్పించాం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీసీలో పాల్గొన్న కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ల ఆదేశాల మేరకు చేపట్టే అన్ని రకాల ప్రక్రియలపై, అన్ని అంశాలపై బీఎల్వోలు సమగ్ర అవగాహన శిక్షణ కలిగి ఉండాలని, ఆ మేరకు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ ఎస్ ఆర్ (పాడేరు) జిల్లాకు సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియలు, ఇతర అంశాలపై నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. బీఎల్వోలకు రెండు శిక్షణ కుడా పూర్తి చేశా మన్నారు. దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు చేపడుతున్నామని, పెండింగ్ లేకుండా చూసుకుంటున్నామని సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. వీసీ అనంతరం అధికారులకు జిల్లా కలెక్టర్ పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. రాబోయే అవసరాలను, జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే అందరూ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. 2002 జాబితాను 2025 ఓటర్ల జాబితాతో సరిచూసి పరిశీలించాలని చెప్పారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను ఇప్పటివరకు జిల్లాలో 28.14% మాత్రమే జరిగింది. అరకు, పాడేరు నియోజకవర్గంలో 1200దాటినా ఓటర్ల పోలింగ్ స్టేషన్స్ గుర్తించి, కొత్తగా 25 పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి వాటి పరిధిలో అన్ని మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. మిగిలినవన్నీ ఈనెలాఖరులోగా సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా ప్రణాళిక చేసుకోవాలన్నారు. రోజు ఒక గంట సమయం కేటాయించాలని, బీఎల్వోలకు క్రమం తప్పకుండా సూచనలు ఇస్తూ అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలని ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు సూచించారు. బీఎల్వోలు కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, మ్యాపింగ్ ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా బీఎల్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిన ఈఎంఆర్ఎస్ విద్యార్థి

విశాలాంధ్ర-పెదబయలు : ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన జాతీయస్థాయి వాల్యూ ఎడ్యుకేషన్ ఒలింపియాడ్ పోటీల్లో పెదబయలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి సత్తా చాటారు వివిధ రాష్ట్రాల నుంచి 12 మంది విద్యార్థులు విజయం సాధించగా ఆంధ్రప్రదేశ్ నుంచి తమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కొర్ర గౌతమ్ మూడవ స్థానం సాధించడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ అమిత్ ఆనంద్ తెలిపారు గౌతమ్ కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ చేతుల మీదగా బహుమతి తీసుకోనున్నట్లు తెలిపారు జాతీయస్థాయి పోటీల్లో మూడువ స్థానం సాధించడంపై పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

రంపచోడవరం జిల్లాకు 'కారం తమ్మనదొర' పేరు పెట్టాలి

విశాలాంధ్ర-సీలేరు : సీలేరు అల్లూరి సీతారామరాజు జిల్లా. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పునర్ వ్యవస్తీకరణలో నూతనంగా రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న జిల్లాకు రంప పితూరి యోధుడు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన దొర పేరు పెట్టాలని అల్లూరి సీతారామరాజు జిల్లా డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కారం తమ్మన దొర మొదటి రంప తిరుగుబాటుకు (1839-1848) నాయకత్వం వహించాడు, ఐదుగురు సహచరులతో 30 మందితో కూడిన బలీయమైన సాయుధ బృందాన్ని ఏర్పాటు చేసుకొని అతను బ్రిటిష్ సామ్రాజ్యంపై అనేక దాడులకు నాయకత్వం వహించాడు, ముఖ్యంగా 1840లో అతని బృందం 12 మంది పోలీసులను చంపింది మరియు ఎనిమిది సంవత్సరాలు గెరిల్లా యుద్ధాన్ని చేశారు. ఈయన నాయకత్వంలో సేనలు రంపచోడవరం, రాజవొమ్మంగి,అడ్డతీగల, ఖమ్మం, చింతూరు, ఒడిశా రాష్ట్రం ప్రస్తుత మల్కన్ గిరి జిల్లాలోని మల్కన్ గిరి కలిమెల, పొడియా మరియు మత్తిలి ప్రాంతాలలో గిరిజన ప్రజలలో స్వాతంత్ర్య పోరాట చైతన్యాన్ని రగిలించి ఉద్యమించేలా చేశారు. ఇటువంటి స్వాతంత్ర్య పోరాట యోధుడి గౌరవార్థం రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయబోయే నూతన జిల్లా గిరిజనకు కారం తమ్మన దొర జిల్లాగా నామకరణం చేయడం సమంజసం అని అన్నారు గిరిజన ప్రజల అభీష్టాన్ని మన్నించి నూతన జిల్లాకు కారం తమ్మన దొర జిల్లాగా పేరుపెట్టాలని కాంగ్రెస్ నాయకులు కారే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బిఎల్వోలకు శిక్షణ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజకవర్గంలోని సీతంపేట, భామిని మండలాల బిఎల్ఓలతో గురువారం పాలకొండ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పవార్ స్వప్నిల్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన నూతన నిబంధనల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఏ విధంగా చేపట్టాలి, పాటించాల్సిన నిబంధనలపై రిటర్నింగ్ అధికారి పవార్ స్వప్నిల్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతంపేట బామిని తహసిల్దార్లు శ్రీకన్య, శివన్నారాయణ, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

తామరఖండిలో రైతు సేవా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-సీతానగరం : ఎమ్మెల్యే బోనేల విజయ్‌చంద్ర ఆదేశాలు మేరకు తామరకండి గ్రామంలో సహకార సంఘం అధ్యక్షులు యామల శ్రీరాములు నాయుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈక్రాప్ అనుసారంగా ధాన్యం కొనుగోలు చేస్తామని, ప్రతి రైతుకి గోనె సంచులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే పిఎసిఎస్ లో 15వేల గోను సంచులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కోకుండా రైతుల పండించిన ప్రతి ధాన్యంను రైస్ మిల్ కి చేరేలాగా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత వెంకటనాయుడు, పిఎసిఎస్ డైరెక్టర్ల, ఏఎంసీ డైరెక్టర్ హిమసాయికిరణ్, నాయకులు దాసరి శివున్నాయుడు, అల్లు రమేష్‌నాయుడు, పెదిరెడ్ల ఆదినారాయణ, అల్లు చినబాబు గంగునాయిని సింహాచలం, టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

మృతిచెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ సూరిబాబు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. రాజవొమ్మంగి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని సంకల్పంతో గురువారం ఎంపీడీవో యాదగిరిశ్వర రావు, ఏపీవో శ్రీనివాస్ సమక్షంలో మృతుని సూరిబాబు కుటుంబ సభ్యులకు 18వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంజం జగన్నాథస్వామి మండల అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర 'కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు సరస్వతీ విద్యానికేతన్ విద్యార్థులు

విశాలాంధ్ర-కురుపాం : సరస్వతీ విద్యా నీకేతన్ కురుపాంలో చదువుచున్నా కె.సాత్విక్ (8సం), కె.నిషిత (5సం) నవంబర్ 30, 2025 న విశాఖపట్నం జరగనున్న అంతర్ రాష్ట్ర కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో అండర్ 10 విభాగంలో పాల్గొంటున్నట్లు కరస్పాండెంట్ ఎస్. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కె.శ్రీరామమూర్తి నాయుడు తెలియజేసారు. ఈ పోటీలకు పాఠశాల కరాటే శిక్షకుడు సెకెండ్ డాన్ బ్లాక్ బెల్ట్ కె.నరేష్ మెంటారు వ్యవహరిస్తారు. ఈ పోటీలో చిన్నారులు మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షంచారు.

మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఓ పరిశీలన



విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకమును, ముస్తాబుకార్యక్రమంను ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ గురువారం నాడు పరిశీలించి పలు సూచనలు చేశారు. దీంతోపాటు పిల్లలందరకు హ్యాండ్ వాష్ చేసుకునే కార్యక్రమం కూడా పరిశీలించి అందరూ చేతులను పరిశుభ్రమైన విధంగా ఉంచుకుంటే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంను మెనూ ప్రకారమే అన్నీఉండి రుచిచూడగా బాగానే ఉన్నవని తెలిపారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు కూడా పరిశీలించారు. ఈకార్యక్రమంలో హెచ్ ఎం ఇళ్లాప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తోలుంగూడకు బి.టి.రహదారి నిర్మించి ఆదుకోండి

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని వబ్బంగి పంచాయతీ తోలుంగూడ గ్రామానికి తక్షణమే శాస్వత బి.టి రహదారి నిర్మించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గురువారం తోలంగూడకు చెందిన మందంగి కింబప్పుకి 4 రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు హాస్పటిల్‌కి తీసుకువెళ్ళడానికి రోడ్డు బాగలేకపోవడంతో తోలంగూడ నుండి 4 కిలోమీటర్లు డోలి కట్టి కిందకు గిరిజనులు మోసుకొని వచ్చారు తోలుంగూడకు వెంటనే రోడ్డు వెయ్యాలని, రహదారి నిర్మాణం జరిగితే తోలుంగూడ తో పాటుగా పరిశర గ్రామాల్లో కష్టాలు కూడా తీరుతాయని తెలిపారు.

రానున్న రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం

ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిష్ పట్నాయక్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రానున్న రోజుల్లో రాష్ట్రంలో,దేశంలో కాంగ్రెస్ పార్టీ దే అధికారమని ఏఐసీసీ అబ్జర్వర్ దేబాషిస్ పట్నాయక్ అన్నారు. గురువారం పార్వతీపురంలో ఏపిసీసీ మెంబెర్ జగత శ్రీనివాస్, డిసిసి బుల్లిబాబు, పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఆ పార్టీ నాయకులు తీళ్ళ గౌరీ శంకరరావు, కోలా కిరణ్ కుమార్, సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, చొక్కాపు వెంకటరమణ, శాంతి కుమారి తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ప్రజలు ప్రాంతీయ పార్టీ అయినా బి.ఆర్.ఎస్ కు ఓటు వేసి గెలిపించారన్నారు. కొద్ది సంవత్సరాలు తర్వాత బిఆర్ఎస్ పనితనం తెలుసుకున్న ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారన్నారు. ఆంధ్రాలో కూడా అదే పరిస్థితి వస్తుందన్నారు. ఆంధ్ర, బీహార్ ఇలా ఎక్కడ చూసినా ఓట్ చోరీ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలు ప్రకారం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంస్థత నిర్మాణ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగా జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో పార్టీ చాలా దృఢ సంకల్పంతో ఉందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జంఝావతీ ప్రాజెక్టు సమస్య వేధిస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆ ప్రాజెక్టుకు మంచి రోజులు వచ్చాయి అన్నారు. తర్వాత ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ వస్తే జంఝావతి ప్రాజెక్టుకు మోక్షం కలుగుతుందన్నారు. జిల్లాను ఏనుగుల సమస్య పీడిస్తోందన్నారు. ఇప్పటివరకు 12 మంది వ్యక్తులు చనిపోగా సుమారు ఆరు కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. సుమారు ఐదేళ్లుగా ఐటీడీఏ పాలకవర్గ సమావేశాలు లేకపోవడం అన్యాయం అన్నారు. పూర్ణపాడు లాబేసు వంతెన పూర్తి కాలేదు అన్నారు. జిల్లాలో 90 శాతం చెరువులు, గెడ్డలు తదితర నీటి వనరులు కబ్జాకు గురయ్యాయి అన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీ తాగునీటి సమస్య వేధిస్తోందన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య దశాబ్దాలుగా వేధిస్తోందన్నారు. ఆయా సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీతో పరిష్కరింపబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జాత దిలీప్ కుమార్, గర్భాపు రవికుమార్, రాయల లక్ష్మ, చిట్టయ్య, రాంబాబు, బంకపల్లి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, ప్రజా సేవే నా లక్ష్యం

విశాలాంధ్ర-పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అంటూ ఎలా ముందుకు దూసుకుపోతుందో పాడేరు నియోజకవర్గంలో ప్రజాసేవే నా లక్ష్యం అంటూ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ ప్రజల ముంగిట అలా దూసుకుపోతున్నారు. తన మన అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ తన చిరునవ్వులతో అందరినీ ఆదరిస్తూ ఎదుటివారి కష్టాలు నష్టాలు నాదే అంటూ ప్రజల సమస్యలు పరిష్కారం చేయడమే తన లక్ష్యంగా భావించి ప్రతి ఒక్కరిని కలుస్తూ వారి ఆరోగ్యాల పై అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం తన లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగిపోతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడు రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినప్పటినుండి అలాగే పాడేరు నియోజకవర్గంలో చురుకుగా తిరుగుతూ సీలేరు నుండి పాడేరు వరకు అన్ని గ్రామాలకు తిరిగి బూత్ కమిటీ లు నియమకల్లో అందరినీ ఒక్కటిగా చేసి ప్రజల మన్నానాలను ఆనాడే పొందారు. జి జి కే వీధి మండలంలో సీలేరు కొయ్యూరు చింతపల్లి జిమాడుగుల పాడేరు మండలాలల్లో తన పాత్ర ఎంతో పోషించి తెలుగుదేశం పార్టీ బలోపేతం చేశారు కానీ కొంతమంది తనను ఎదగకుండా తొక్కే ప్రయత్నం చేసిన తనకున్న తెలివితేటలతో ముందుకు దూసుకునే పోతున్నారు. అయితే సురేష్ కుమార్ అతి పెద్ద కుటుంబాల్లో పుట్టినటువంటి వ్యక్తి నియోజకవర్గంలో ఏ మూలాన వెళ్లిన తన కుటుంబం ఉంటుంది. అదేవిధంగా అందరినీ ఆప్యాయతంగా కలుపుకొని అందరూ మనవాళ్లే అంటూ కలుపుకోరు తనం ఉన్న వ్యక్తి సురేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ అంటే తనకు పిచ్చి పార్టీ కోసం రాత్రి పగలు కష్టపడి పార్టీ ఇచ్చిన పనిని సక్రమంగా చేసి పార్టీ బలోపేతానికే తన లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా నేడు ఎదగాడు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమాయే విధంగా చూడడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎంతటి కష్టాలు నష్టాలు వచ్చిన వారిని ఓదారిస్తూ తన స్తోమత దగ్గర ఆర్థిక సహాయం కూడా చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. అంతే కాకుండా కష్టపడి పనిచేస్తే తెలుగుదేశం పార్టీ తగిన గుర్తింపు నిస్తుంది అంటూ ముందుకు సాగుతున్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముడుపుల పూజలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక శ్రీలక్ష్మినరసింహస్వామిఆలయం గురువారం ముడుపుల పూజలకు వేకువజామునుండే తరలివచ్చిన భక్తులతో ఆలయం సందడిగా కనిపించింది. మార్గశిరమాసంకావడంతో పాటు గురువారం చేస్తున్న ముడుపులు పూజవలన ఆలయ ప్రాంగణంలో శ్రీరాజ్యలక్ష్మిదేవి ఉండడం వలన కూడా భక్తులతాకిడిగణనీయంగా పెరిగింది. ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు కొత్తగాభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ముడుపులను కట్టినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, టీటీడీ పారాయణకర్త కె.శ్రీనివాసరావులు తెలిపారు. ముడుపులు పూజలకు దూ ప్రాంతాల నుండి ఎక్కువ మంది భక్తులు వస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాసా చార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. ఉదయంనుండి రాత్రివరకు భక్తులు ముడుపుల పూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు,పూలు స్వామివారికి పెద్దఎత్తున అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలోజరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోటి భక్తులు తెలిపారు. ముడుపులు పూజలకు వస్తున్న భక్తులు నిర్మలమైన మనస్సుతో పూజలుచేస్తూ27సార్లు ఆలయంచుట్టూ మంత్రాల ఉచ్చరిస్తూ ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. ఈపూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణస్వామి, భారతిలతోపాటు భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్లారు. గడచిన మూడు వారాలుగా పోలీసులు దగ్గరుండి వాహనాలను దూర ప్రాంతాల్లో ఉంచడంతోపాటు భక్తులకు పలు సూచనలు చేయడంతో పాటు, ఆలయ ప్రధానఅర్చకులు కూడా ముడుపులు ఇచ్చే అంశంలో కొన్ని మార్పులు చేయడం వలన భక్తులందరూ స్వామివారిని దర్శించుకోవడం చాలా సులభంగా జరుగుతుంది. దీంతో భక్తులు కూడా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అర్చకులు, ఆలయధర్మకర్తలు స్వామివారి మొక్కులు చెల్లించడం విషయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈకార్యక్రమంలోప్రధానఅర్చకులతో పాటు కె.మురారి,పవన్ కళ్యాణ్ ఆచార్యులు, విహారి, ప్రసాద్,మనోజ్, శ్రీకర్ ఆచార్యులు తదితర అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముడుపులు పూజల్లో పాల్గొంటున్న భక్తులు రద్దీదృష్ట జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్, ఏఎస్ఐ లక్ష్మణరావులు తెలిపారు. వారుకూడా వేకుజామునుండే ఆలయంబయట, ఆలయంలోపల సిబ్బందితో దగ్గరుండి బందోబస్తు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు మహిళా భక్తులు ఎక్కువమంది ఇటీవల కాలంలో ఉచితబస్సులలో రావడం వలన రాష్ట్రీయ రహదారిపై బస్టాప్ వద్ద ప్రత్యేకపర్యవేక్షణ చేస్తూ భక్తులను తరలించే చర్యలను తీసుకుంటున్నామని ఎస్ఐ రాజేష్ ఏఎస్ఐ లక్ష్మణరావులు తెలిపారు.

ఉపాధి అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలి

- వాసవ్య మహిళా మండలి-ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం

- వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం డైరెక్టర్ సునీత

విశాలాంధ్ర-చింతపల్లి : మహిళలు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలపడేందుకు కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం డైరెక్టర్ సునీత అన్నారు. వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆర్థిక సహాయంతో కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు కటింగ్, వివిధ మోడల్స్, డిజైన్ తయారీ, టైలరింగ్‌కు సంబంధించిన అన్ని రకాల కుట్టు మిషన్ కు సంబంధించి ప్రాథమిక మరియు ప్రగతిశీల శిక్షణ కార్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి ఉషా కంపెనీతో కలిసి మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి గొప్ప సేవలు అందిస్తున్నామన్నారు. ఈ శిక్షణతో మహిళలు సంపాదించే ఆదాయం వారి పిల్లల చదువు, పోషకాహారం, కుటుంబ అవసరాలను తీర్చడంలో ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. టైలరింగ్ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం మాత్రమే కాకుండా, కుటుంబ అవసరాలను తీర్చడంలో ఆరోగ్య పరిరక్షణలో, ఆర్థిక స్థిరత్వాన్ని పొందడంలో ఇది ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. వాసవ్య మహిళా మండలి ప్రధాన లక్ష్యం బాల్యవివాహాల నిర్మూలన, మహిళలు ఆర్థికంగా బలపడేలా శిక్షణ, ఉపాధి అవకాశాలు, ఆదాయ మార్గాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఉషా ప్రోగ్రామ్ డైరెక్టర్ టి రాజుకుమర్ మాట్లాడుతూ ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని మహిళలకు ఈ శిక్షణ ఇవ్వబడిందని, ప్రస్తుతం ఈ సేవలను అల్లూరి జిల్లాలోనూ విస్తరిస్తున్నా మన్నారు. వాసవ్య మహిళ మండలి మరియు ఉష స్టేట్ కో ఆర్డినేటర్ కొన శివయ్య ఈ 9 రోజుల శిక్షణ కార్యక్రమంలో టైలరింగ్‌తో పాటు ఆరోగ్యంపై అవగాహన, సీజనల్ వ్యాధులు, వైరస్, బ్యాక్టీరియా వ్యాధుల గురించి మరియు టైలరింగ్ కి సంబంధించిన మెలుకువలపై అవగాహన కల్పించారు. కుట్టుమిషన్ల ద్వారా సంపాదించిన ఆదాయాన్ని కొంత కుటంబానికి, కొంత బ్యాంక్ లో నిల్వ చేసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షకులకు కుట్టుమిషన్లు, దర్జీ సంబంధిత పుస్తకాలు, సైన్ బోర్డులు, శిక్షణా ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

ఎదురు పెంపకంపై వైటిసిలో మూడు మండలాలకు శిక్షణ

ఎంపీడీవో యాదగిరిశ్వరరావు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల వైటీసీలో ఎదురు పెంపకంపై జరిగే శిక్షణ కార్యక్రమానికి రాజవొమ్మంగి మండలం నుండి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన ప్రతి ఒక్కరు హాజరుకావాలని రాజవొమ్మంగి ఎంపీడీవో యాదగిరిశ్వరరావు కోరారు. ఈ శిక్షణ తరగతులు ఉదయం 9:30 గంటలకు అడ్డతీగల వైటీసీలో నిర్వహించడం జరుగుతుందని దీనికి రాజవొమ్మంగి, అడ్డతీగల, వై రామవరం మండలాల వారికి వెదర్ పెంపకంపై శిక్షణ, అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీంట్లో భాగంగానే రాజవొమ్మంగి మండలంలో 15 పంచాయతీలలోని 34 గ్రామాల నుండి సర్పంచి, పంచాయతీ కార్యదర్శి పెస కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, వివో ప్రెసిడెంట్, ఎస్ హెచ్ జి లీడర్, ఫారెస్ట్ కమిటీ మెంబర్ వీరందరూ అడ్డతీగల వైటీసీలో జరుగు వెదర్ పెంపకంపై జరుగు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

క్రీడాకారుడికి అభినందన...

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి బిల్లకుర్తి నవీన్ కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానం సంపాదించాడు గురువారం ప్రతిభ చూపిన విద్యార్థికి పాఠశాలలో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు బి నాగభూషణరావు ఉపాధ్యాయులు బి శంకర్రావు నిరీక్షణ తదితరులు పాల్గొన్నారు.

జీవనం మెరుగైనచోట పునరావాసం కల్పించండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని పోలవరం నిర్వాసితులు పునరావాసం కోసం ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు గురువారం ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం యాదవోలు గ్రామం లో పునరావాసం కోసం వెళ్లిన మండల గ్రామస్తులు అక్కడ పరిస్థితి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం పునరావాసం కోసం యాదవోలు గ్రామం వెళ్లి పరిశీలించగా అక్కడ నూట యాభై అడుగుల లోతు మేరకు మోటర్ నీళ్లు సుద్ద కలిసిననీళ్ళుగా ఉన్నాయని, ఏడు వందల అడుగుల లోతులో నుండి వచ్చిన నీరు చాలా వేడిగా రసాయనాలు కలిసినట్లుగా కనిపిస్తున్నాయని అందరూ వాటిని పరీక్షించి, ఇక్కడ నివాసమిస్తే మా ఆరోగ్యాలు క్షీణిస్తాయని, మా జీవనశైలి విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని, యాదవోలు గ్రామంలో పునరావాసం వద్దని తెలియజేశారు. పోలవరం కోసం సర్వం త్యాగం చేస్తున్న మాకు ఇలాంటి చోట ఇళ్ల స్థలాలు ఇచ్చి అనారోగ్య పాలు అయ్యేవిధంగా చేయొద్దని ఐటిడిఏ పిఓని నిర్వాసితులు కోరుకుంటున్నామని తెలియజేస్తూ, మెరుగైన చోట పునరావాసం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, మండల నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

సంకాడ గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం

టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు

విశాలాంధ్ర-జీకే వీధి : సంకాడ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి, పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వాటిపై రైతులకు వివరించడం జరిగిందిని గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, బూత్ ఇన్చార్జి మామిడి చంటిబాబు, అగ్రికల్చరల్ అసిస్టెంట్, సాగిన కైలాసపతి, ఎం.చిన్ని, సంకాడ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాన్యం కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోండి

మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్ కోరారు గురువారం ఆయన బీజేపురం కో-ఆపరేటివ్ సొసైటీలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు ద్వారపురెడ్డి సోముల మాస్టారు తో కలిసి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించే ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని అంతేకాకుండా దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ జోగి భుజంగరావు కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో సిహెచ్ తిరుపతిరావు బొమ్మిక బీజేపురం సర్పంచులతోపాటు అధిక సంఖ్యలో అన్నదాతలు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో కొయ్యూరు ఏపీఆర్ విద్యార్థి విజేత

ఏపీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ నరసింహమూర్తి

విశాలాంధ్ర-కొయ్యూరు : జిల్లా కేంద్రమైన పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవం వేడుకల్లో ఏపీఆర్ పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందడం అభినందనీయమని కొయ్యూరు ఎపిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ నరసింహమూర్తి అన్నారు. గురువారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ప్రిన్సిపల్ నరసింహమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీలో (విద్యార్థులు) ఏపిఆర్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పంచాడ హేమంత్ సాయి మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందడంతో జిల్లా స్థాయి జరిగిన పోటీల్లో కూడా విజేతగా నిలవడం జరిగిందన్నారు. మాక్ అసెంబ్లీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థి పంచాడ హేమంత్ సాయికి ఇంచార్జ్ కలెక్టర్ శ్రీ తిరుమల శ్రీ పూజ చేతులు మీదగా ప్రశంసా పత్రాన్ని మెడల్ అందుకోవటం జరిగిందని తెలిపారు. కొయ్యూరు ఏపీఆర్ పాఠశాల పేరు ప్రఖ్యాకులను జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చిన పంచాడ హేమంత్ సాయిని ప్రిన్సిపాల్ నరసింహమూర్తి వైస్ ప్రిన్సిపాల్ శంకర్ ఉపాధ్యాయులు అభినందనలతో ముంచేత్తారు.

బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా చేస్తున్న కృషి అభినందనీయం

- బాల్యవివాహాలను నిర్మూలిద్దాం.. బాల్యాన్ని రక్షిద్దాం

- 100 రోజుల అవగాహన కార్యక్రమం అద్భుతం - ఏటిడబ్ల్యూఓ జయ నాగలక్ష్మి

విశాలాంధ్ర -చింతపల్లి : బాల్య వివాహాల నిర్మూలన కోసం వాసవ్య మహిళా మండలి చేస్తున్న కృషి అభినందనీయమని స్థానిక ఏటిడబ్ల్యూఓ బలిరెడ్డి జయనాగలక్ష్మి అన్నారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో బాల్యవవాహాలను నిర్మూలిద్దాం... బాల్యాన్ని రక్షిద్దాం అనే నినాదంతో బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా చేపట్టిన 100 రోజుల కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అదే క్రమంలో వంగసార ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, కొత్తపాలెం, కృష్ణాపురం గ్రామాలలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులకు బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు, చట్టపరమైన అంశాలు, బాలికల భవిష్యత్తుపై వాటి ప్రభావం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో బాల్యవివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలు, కొవ్వొత్తి ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు రైటింగ్ ప్యాడ్స్ ను వాసవ్య మహిళా మండలి తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు గోవింద, వంగసార పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు, వరలక్ష్మి, ఆయా పాఠశాలల సహోద్యోగులు, ఆంగన్‌వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో వాసవ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

కాఫీ కార్మికుల మరిన్ని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : కాఫీ కార్మికుల మరిన్ని సమస్యల పరిష్కారానికి ఏ పీ ఎఫ్ డీ సీ ఎం.డి చొరవ చూపాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాఫీ కార్మిక సంఘం, సిఐటియు వినతితో ఏపీ ఎఫ్ డీ సీ ఎండి శ్రీధర్ పర్యటన, ఈనెల 14వ తేదీనే కూలి రేట్లు, కాఫీ పండ్ల దరల పెంపు అమలు చేసిన యాజమాన్యం, ఈ పర్యటనలోనే కాఫీ కార్మికుల మరిన్ని సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని ఎండికి వినతి, శుక్రవారం చింతపల్లిలో కలవనున్న కాఫీ కార్మిక సంఘం సిఐటియు ప్రతినిధులు, వివరాల్లోకి వెళితే ఈనెల 17వ తేదీన రాష్ట్ర రాజధాని మంగళగిరి తన ఆఫీస్ లో కాఫీ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు ఏపీ ఎఫ్ డి సి ఎండి ఎస్ ఎస్ శ్రీధర్ ను కలిసి కార్మికుల సమస్యలను వివరించారు, స్పందించిన ఎండి శ్రీధర్ ఈ నెల లోపు అల్లూరి జిల్లా కాఫీ తోటలలో పర్యటించడానికి వస్తున్నట్లు ప్రతినిధి వర్గానికి తెలియజేశారు, శాంతించిన కార్మికులు సమ్మె తాత్కాలికంగా విరమింపజేసి కాఫీ తోటల పనులలో నిమగ్నమయ్యారు, అనుకున్నట్టుగానే ఎండి శ్రీధర్ బుధ, గురువారాలలో పాడేరు, చింతపల్లి, జికే వీధి డివిజన్లలో పర్యటిస్తున్నారు. కాఫీ తోటల బాగోగులు, సంస్థ రక్షణ కోసం క్షేత్రస్థాయి సిబ్బంది పరిస్థితులు తెలుసుకోనున్నారు, ఎండి పర్యటనకు ముందుగానే వీడిఏ పాయింట్లకు కరువు భత్యం ఆధారంగా ఈనెల 14వ తారీకు నుంచి రోజువారి వేతనం కాఫీ పండ్ల కేజీ రేట్లు పెంచారని, రోజువారి వేతనం 321రూ నుంచి 351 రూపాయి అంటే 30 రూపాయలు పెరిగిందని, అదే కేజీ పళ్ళ రేటు, 610 పైసల నుంచి,6రూ 66 పైసలు, అంటే 56 పైసలు పెరిగిందని వివరించారు, అయితే కార్మికులు కోరుతున్నది, కేజీ పళ్ళతో కాకుండా రోజువారి వేతనంతో పళ్ళు సేకరణ రేటు ఇవ్వాలని కోరుతున్నామన్నారు, అలాగే సంస్థ రక్షణ కోసం క్షేత్రస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని కోరుతున్నామన్నారు, 17 మంది ప్లాంటేషన్ కండక్టర్లు, 22 మంది అసిస్టెంట్ కండక్టర్లతో సంస్థ ఎలా సంరక్షించబడుతుందని అన్నారు, ఈ విషయాలపై రేపు ఎండితో కలవనున్నట్లు సిఐటి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, కాఫీ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు %ూ%.సుందర్ రావు తెలియజేశారు.

బాల్యవివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

కొవ్వొత్తుల ర్యాలీలో సూచించిన ఎస్ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి: బాల్యవివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానిక ఎస్సై వి వెంకటేశ్వరరావు అన్నారు. వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల వలన ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు. వాటిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. బాల్యవివాహాలను నిర్మూలిద్దాం.. బాల్యాన్ని రక్షిద్దాం అనే నినాదంతో వాసవ్య మహిళా మండలి చేస్తున్న కార్యక్రమాలతో గ్రామాన ప్రజలు అవగాహన పొందుతున్నారు అన్నారు. ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై అవగాహనకార్యక్రమాలు నిర్వహించవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంఅండ్ హెచ్ఓ



విశాలాంధ్ర-అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకులోయ మండలం పరిధిలోగల మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి. కృష్ణమూర్తి నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి,వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పి.హెచ్.సిలో వైద్యం కొరకు వచ్చే రోగులకు సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలనుపరిశీలించారు. పి.హెచ్.సికి వచ్చిన రోగులతో ముచ్చటించి గ్రామాలలో అధికంగా ప్రబలుతున్న రోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి హాజరు రిజిస్టర్ ను పరిశీలించి విధులకు గైర్హాజరయిన సీనియర్ అసిస్టెంట్ ఎస్.సింహాచలం రెండు రోజుల జీతంను నిలుపుదల చేయాలని ఆదేశించారు.అలాగే విధులకు ఆలస్యమైన అటెండర్ కు ఇకపై సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పి.హెచ్.సిలో సుఖ ప్రసవాలు అధికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యాదికారిని ఆదేశించారు.గ్రామ స్థాయిలో సుఖప్రసవాలు,చిన్నారులలో వచ్చే న్యుమోనియా వ్యాధి లక్షణాలు తీసుకొనే జాగ్రత్తలు,తల్లిపాల ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారం గూర్చి అవగాహన కల్పించాలని వైద్యాధికారిని ఆదేశించారు..కాన్పు అనంతరం 48 గం.లు సిబ్బంది పర్యవేక్షణలో ఉండాలని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు నిర్ధారించిన అనంతరం తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం సహాయంతో వారి గ్రామానికి తరలించాలని సిబ్బందికి ఆదేశించడం ఆదేశించారు.అన్ని వార్డులు,ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు ల్యాబ్ ద్వార నిర్వహిస్తున్న రక్త పరిక్షలు, మలేరియా కేసులను అందించిన చికిత్సలను అడిగి తెలుసుకున్నారు.ఫార్మసీని తనిఖి చేసి అందుబాటులో ఉన్న మందులను వ్యాక్సీన్లను పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో ఇంటింటి సందర్శనలు నిర్వహించే క్షేత్ర స్థాయి సిబ్బంది, పర్యవేక్షణ సిబ్బంది అంకిత భావంతో తమ విధులను నిర్వర్తించాలని విధినిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డా.ఎస్.వసంత,సిబ్బంది పాల్గున్నారు.

ఉత్సాహంగా 'రైతన్న మీకోసం



రైతన్నా-మీ కోసం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని

జాయింట్ కలెక్టర్ యస్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : రైతన్నా-మీ కోసం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా జరుగుతోంది. వ్యవసాయ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రైతుల సమస్యలు తెలుసుకోవడానికి మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమని గురువారం బలిజిపేట మండలం, పెద్దింపేట గ్రామాన్ని పర్యటించారు. పంట పరిస్థితులు, భూమి స్వరూపం, సాగు విధానాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, నీటి అవసరాలపై రైతుల నుండి నేరుగా సమాచారం సేకరించడం జరుగుతోందన్నారు. రైతుల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకోవడం, వారి ఆదాయం పెంచుకునే దిశగా మార్గనిర్దేశం చేయడమే ఈ క్యాంపైన్ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు, ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖకు మధ్య సమన్వయం మరింత బలపడిందని అభిప్రాయం వ్యక్తం చేసారు. రాబోయే పంట సీజన్లకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, విత్తనాలు, ఎరువులు, నీటి ప్రణాళికలు మరియు పంట రకాలకు సంబంధించిన ముందస్తు అనుసంధాన చర్యలకు ఇది దోహదం చేస్తుంది. రైతుల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా యంత్రాలపై సబ్సిడీలు, పంట ప్రోత్సాహక పథకాలు, ఆధునిక సాగు విధానాల అమలు, మరియు అధిక దిగుబడి - తక్కువ ఖర్చుతో సాగు సాధించేందుకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రణాళికలను అమలు చేయనుంది. వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చడానికి లక్ష్య ఆధారిత ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ సమాచారం ఉపయోగకరమని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అనంతరం బలిజిపేటలో పిహెచ్సి, ఎంఎల్ఎస్ సబ్ పాయింట్స్ పనితీరు పరిశీలించి పలు సూచనలు అందజేశారు.

శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహింపు



విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం ఎఎస్పీ, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ మనీషా వంగలరెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్ 1,2 పోలీస్ అధికారులు, సిబ్బంది పట్టణ పరిధిలోని విద్యార్థులకు బెలగాంలోని డివివిఎం హైస్కూలు, బైపాస్ రోడ్డులో గల భాస్కర్ హైస్కూల్ లో గల విద్యార్థులకురక్షణ, జాగ్రత్తలు, నిర్భయం, ఆరోగ్యంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోక్సో చట్టం (2012) 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను లైంగిక నేరాల నుండి రక్షించడానికి ప్రభుత్వం రూపొందించిన చట్టమని, బాధిత పిల్లలకు తక్షణ న్యాయం, గోప్యత, సురక్షితమైన విచారణ కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని, ఎవరైనా చిన్నారికి హాని చేస్తే కఠినమైన శిక్షలు విధిస్తారని తెలిపారు. మహిళలు మరియు బాలికల భద్రత కోసం రూపొందించిన ఎమర్జెన్సీ సేఫ్టీ యాప్ శక్తి యాప్ అని ప్రమాద పరిస్థితిలో ఎస్ఓఎస్ బటన్ నొక్కితే, వెంటనే పోలీసులకు లొకేషన్ చేరుతుందని, ఏ సమయంలోనైనా సహాయం పొందడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలు (డ్రగ్స్) ఆరోగ్యానికి, మానసిక స్థితికి, భవిష్యత్తుకు తీవ్ర హానికరమని, డ్రగ్స్ వలలో పడకుండా సంఘం, కుటుంబం, పాఠశాల సహాయంతో అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అటువంటి కార్యకలాపాలు కనిపిస్తే తక్షణం పోలీసులకు సమాచారమివ్వాలని తెలిపారు. మొబైల్, సోషల్ మీడియాలో అసభ్య పదాలు, ఫేక్ అకౌంట్లు, ఫోటోలు దుర్వినియోగం మోసపూరిత చర్యలుగా వస్తాయని, ఎవరూ కూడా అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం ఇంచార్జి, ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, మహిళా కానిస్టేబుల్ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్

కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం: శుక్రవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రభుత్వ మరియు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఉదయం 11గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సేవలందిస్తున్న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు మరియు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ సర్వీసుకు సంబందించిన ఫిర్యాదులు, పెండింగ్ విషయాలు, పెన్షన్ సమస్యలు, టెర్మినల్ బెనిఫిట్ క్లెయిమ్‌లు మరియు పరిష్కారానికి సాధ్యమయ్యే ఇతర పరిపాలనా సమస్యలను విన్నవించడానికి ఒక ప్రత్యేక వేదికను అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని శాఖాధిపతులు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సూచించిన సమయానికి హాజరు కావాలని, జిల్లా అధికారులు పెండింగ్‌లో ఉన్న సేవా సంబంధిత సమాచారంతో ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

తప్పుడు ప్రచారం చేసేవారిని విడిచి పెట్టే ప్రశక్తి లేదు

నేను ఏ తప్పూ చేయలేదు
నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం
నా ఎదుగుదలను ఓర్వలేక తప్పుడు ఆరోపణలు
మంత్రి పిఎస్ బందాపు సతీశ్



విశాలాంధ్ర-సాలూరు : కొంతమంది నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని, వాటిలో ఏమాత్రం నిజం లేదని బందాపు సతీష్ అన్నారు. గురువారం ఉదయం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల మా వీధికి చెందిన మహిళ, ఆమె ఉద్యోగం వెయ్యిస్తానని చెప్పి నేను డబ్బులు తీసుకున్నట్లు ఆరోపించిందని, అది పూర్తిగా అబద్ధం అన్నారు. 2021లో ఆమె కారుణ్య నియామకం కింద ఉద్యోగం కోసం ప్రయత్నిస్తే అప్పట్లో విలేకరిగా ఉన్న నేను మాట సహాయం మాత్రమే చేసానన్నారు. అలాగే ఉద్యోగం కోసం డబ్బులు ఇచ్చానని అంటూ ప్రాంశరీ నోట్లు వ్రాసి ఇచ్చినట్లు ఆమె ఆరోపించారని, ఉద్యోగం కోసం డబ్బులు ఇస్తే ప్రాంశరీ నోట్లు ఎందుకు వ్రాసి ఇస్తానో మీరే అర్థం చేసుకోవాలన్నారు. ఇదంతా కొంతమంది వైకాపా వారి తోపాటు నాతో ఉన్న వారిలో కొందరు కలిసి కుట్ర పన్నారన్నారు. మంత్రి నాకు ప్రాధాన్యత ఇవ్వటాన్ని జీర్ణించుకోలేని కొందరు ఒక పథకం ప్రకారం కుట్ర పన్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టానాన్నారు. ఇప్పుడు తప్పుడు వార్తను ప్రచారం చేసినట్లే, గతంలో చేసారని, అప్పట్లో వారు వచ్చి మంత్రిని బ్రతిమలాడుకున్నారని, ఈ విషయంలో కూడా అదే పరిస్థితి వస్తుందన్నారు. అంతేకాకుండా నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తి ఫోన్ డేటా పరిశీలిస్తే ఎన్నో నిజాలు బయటకు వస్తాయన్నారు. అలాగే ఆమె సైబర్ నేరం చెయ్యటంలో దిట్ట అని, నా వద్ద ఉన్న వాటితో ఆమె సైబర్ కేసు పెడతానన్నారు. నేనేంటో, నా వ్యక్తిత్వం ఏమిటో నా వార్డు ప్రజలకు తెలుసన్నారు. అలాగే ఆమె కోసం కూడా మా వీధి ప్రజలకు తెలుసన్నారు. ఒక మహిళ కోసం అంతకు మించి మాట్లాడనన్నారు. అయితే గతంలో ఆమె కొంత మందితో మంత్రి పిఏ అని చెప్పుకొందని, ఆ విషయాన్ని కొంత మంది అధికారులు మంత్రి దృష్టికి తేవడంతో మంత్రి ఆమెను పిలిచి సున్నితంగా మందలించారన్నారు. ఇవన్నీ వాస్తవాలే అన్నారు.నిజాలు చెప్పటానికి ముసుగెందుకు : అదేవిదంగా నీకు నిజంగా అన్యాయం జరిగితే, ఆ నిజాలు చెప్పేందుకు ముఖానికి ముసుగెందుకని, నీ దగ్గర ఉన్న ఆధారాలు పట్టుకొని చర్చకు రావాలని సతీశ్ అన్నారు. నన్ను ఆదరించే వారి వద్ద నన్ను తప్పుడు వ్యక్తిగా చిత్రీకరించేందుకు చూస్తున్నారని, అయితే తప్పుడు ప్రచారంతో నిజాలు అబద్దాలు కాలేవన్నారు. వాళ్లు ఎంతగా దిగజారారో ఆమె చేసిన ఆరోపణలు, ప్రచారమైన న్యూస్ తెలియ జేస్తున్నదన్నారు. మంత్రి కుమారుడుని ఇందులోకి లాగారని, అదంతా ఫేక్ అన్నారు. ఐ ఫోన్ లో కొన్ని జరగవన్నారు. ఒక్కో మేసేజ్ కి మధ్య నిమిషం కూడా గ్యాప్ లేదని అంటూ వాటిని చూపించారు. త్వరలో సైబర్ క్రైమ్ కింద పిర్యాదు చేస్తూ, మా ఇద్దరి ఫోన్లు పోలీసులకు అందజేస్తామని, ఆమె ఫోన్ కూడా ఇవ్వాలని చాలంజ్ చేసారు.ఈ కార్యక్రమం లో స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఇచ్చిన మాటను నెరవేర్చారు

టీడీపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య

విశాలాంధ్ర-ఎటపాక: రంప చోడవరం జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపి ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చారని టీడీపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య అన్నారు. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఆమోదం తెలిపిన నేపథ్యంలో గురువారం సీఎంకు కృతజ్ఞతగా ఎటపాక మండలం తోటపల్లి లోముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి టీడీపీ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశం లో టీడీపి మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి, సీఎం కి హర్షం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముంపు మండలాలను గోదావరి వరదల సమయంలో ముంపు ప్రాంతాన్ని పర్యటించారని , మండలంలోని ముందుగా తోటపల్లి లోనే పోలవరం జిల్లా చేస్తానని ప్రకటించారని, అన్నట్టుగానే పోలవరం జిల్లాపై ఇచ్చిన హామీని నెరవేర్చుతున్నారని పేర్కొన్నారు. అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం కోసం సిఎం తోపాటు పలు మార్లు మంత్రులని కలుసుకున్నారు. వైస్ ఎంపీపీ దొంతి మంగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా ప్రకటించడం హర్షణీయ మందనన్నారు. తెలుగు యువత కార్యదర్శి వల్లభనేని చందు మాట్లాడుతూ జిల్లా ప్రకటన సంతోషదాయకమన్నారు. సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉందని నిరూపితం అయిందన్నారు. జనసేన నాయకులూ గంగాధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట తప్పదని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. పలువురు టీడీపీ నాయకులు హర్షం తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి బాచినేని మల్లేశ్వర రావు, మహిళా అధ్యక్షురాలు పాయందేవి, రాయి మాధవరావు, చంద్ర రఘు, దుద్దుకూరి సతీష్, గుత్తా వెంకటేశ్వరావు, గార్ల పాటి చంద్ర శేఖర్, నలజాల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు, రెవెన్యూ, వైద్య సిబ్బందికి నేత్ర పరీక్షలు



విశాలాంధ్ర - బెలగాం : మీడియా సిబ్బంది కంటి చూపు పరిరక్షణకు జిల్లా కలెక్టర్ దా ప్రభాకర రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఉచిత వైద్య శిబిరంలో మీడియా ప్రతినిధులకు మరియు వారి కుటుంబ సభ్యులకు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సుమారు 200 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టి దోషం, అంతరకుసుమం (కేటరాక్ట్), టెరీజియం (కొయ్యకండ), గ్లకోమా (నీటికాసులు) ఇతరత్రా కంటివ్యాధులకు పరీక్షలు నిర్వహించి దృష్టి దోషం ఉన్న వారిలో దగ్గర దృష్టి దోషం ఉన్న 100 మందికి ఉచితంగా కలెక్టర్ చేతుల మీదుగా కళ్లజోళ్లు అందచేసీనట్లు మిగతా వారికి త్వరలో కళ్లజోళు పంపిణీ చేస్తామని మరియు కంటివైద్య శిభిరంలో కేటరాక్ట్, టెరిజియం వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా పుష్పగిరి కంటి ఆసుపత్రిలో రేపు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా. సూర్య కౌశిక్, వైద్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు డా. టి. జగన్మోహన్ రావు, డా. ఎం. వినోద్ కుమార్, డా. రఘు కుమార్, జిల్లా ఎన్జిఓ అధ్యక్షుడు విఆర్ఎస్ కిషోర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆషా కార్యకర్తలు, వైద్యశాఖ సిబ్బంది, పుష్పగిరి ఆసుపత్రి ప్రతినిధి రాజేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ మోసాలు పట్ల జాగ్రత్త



విశాలాంధ్ర-కురుపాం : సైబర్ మోసాలు లో ఖాతాదారులు మోసపోకుండా, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌పై అవగాహన కురుపాం భారతీయ స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం కురుపాంలో మ్యాజిక్ షో, జానపద గీతాలు కూడిన కళాజాత ప్రదర్శన నిర్వహించారు. సైబర్ మోసాలతో ఖాతాదారులు మోసపోకుండా ఎలా ఉండాలి అన్న విషయంపై అవగాహన పరిచారు. అలాగే జనరల్ ఇన్సూరెన్స్ రోజుకు ఆరు రూపాయలున సంవత్సరానికి 2000 ఇన్సూరెన్స్ చేస్తే ప్రమాద భీమా 40 లక్షలు భీమా వర్తిస్తుందని దీనితోపాటు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా 436 రూపాయలు ప్రధానమంత్రి సురక్ష బీమా 20 రూపాయలు హోటల పింఛన,రైతులు క్రాప్ లోను, హౌసింగ్ లోన్, పిల్లల చదువులకు ఎస్బీఐ ఎడ్యుకేషన్లో, డ్వాక్రా సంఘాల లోను, బ్యాంకు వివరాలను తెలియజేసారు. ఈ కార్యక్రమానికి మహిళలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శక్తి టీం అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పాలకొండ: మహిళలు బాలికలు రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన శక్తియాపను ఏఎస్ఐ ఝాన్సీ పాలకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు, తమకు తాము ఆపదలో నుంచి ఏ విధంగా రక్షించుకోవాలో చేసి చూపారు వీటిపై ప్రతి విద్యార్థి అవగాహన ఉండాలని వెల్లడించారు, ఆపద సమయములో 112 నెంబర్ కు చరవాణి ద్వారా కాల్ చేస్తే ఆపద సమయంలో తక్షణ సహాయం పోలీసుల నుంచి పొందవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రకృతాంబ రాము గణపతి గణేష్ బాబులు పాల్గొన్నారు.

అధిక దిగుబడి లకు విత్తన శుద్ధి తప్పనిసరి

నైరా విద్యార్థులు

విశాలాంధ్ర-కురుపాం : పంటల్లో తెగుళ్ల ఆశించకుండా నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించాలంటే విత్తనశుద్ధి చేయాలని నైరా ఉద్యాన కళాశాల విద్యార్థులు సూచించారు. గురువారం కురుపాం, జియ్యమ్మవలస మండలాల్లో రైతులకు విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. ఖరీఫ్ వరికోతలు తరువాత మొక్కజొన్న సాగుచేసే రైతులు విత్తనశుద్ధి చేసుకుంటే మొక్కలకు చిన్నదశలో చీడపీడల నుంచి రక్షించుకోవడం జరుగుతుందన్నారు. ఒక కేజీ విత్తనానికి 3 గ్రా. మాంకోజెబ్తో శుద్ధి చేస్తే లేతదశలో తెగుళ్ల నుంచి కాపాడుకొని, మొలకశాతాన్ని పెంచవచ్చని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు డి.శంకరరావు, తరుణ్, వంశీ, హజర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ అకస్మిక పర్యటనలు

విశాలాంధ్ర-పాలకొండ: పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నల్ జగన్నాథ్ గురువారం ఆకస్మిక పర్యటనలు నిర్వహించారు పాలకొండ మండలం మంగలాపురం గ్రామంలో భూ సర్వే పరిశీలన చేశారు భూ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రైతులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన సర్వే చేపట్టాలని సిబ్బందికి సూచించారు,అనంతరము పాలకొండ అర్బన్ హెల్త్ సెంటర్ ను పరిశీలించి ప్రహరీ గోడ నిర్మాణ పనులను తనిఖీ చేశారు ఇప్పటికే అర్బన్ సెంటర్ భవన నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని త్వరిత గతిన పనులను పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని నగర పంచాయతీ ఏఈ దేవి వరప్రసాదను ఆదేశించారు అనంతరము సీతంపేట రోడ్డులో సింగన్న వలస కూడలిలో ఉన్న అప్పన్నమ్మ రైస్ మిల్లును పరిశీలన చేశారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు రైతుల నుంచి అధికంగా ధాన్యం సేకరిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ధాన్యం మిల్లు వ్యాపారులు రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయలేదని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆయనతోపాటు డిటి సన్యాసిరావు సిబ్బంది ఉన్నారు.

సివిల్స్ కు ఉచిత శిక్షణ

డిశంబర్ 3 లోగా దరఖాస్తులు సమర్పించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : సివిల్స్ లో ప్రిలిమ్స్, మెయిన్ పరీక్షలకు సంబంధించి బిసి, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా బిసి సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఇ. అప్పన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అభ్యర్థులు విద్యా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డు, 2ఫోటోలు దరఖాస్తుకు జతచేసి డిశంబర్ 3వ తేదీలోగా దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆర్.సి.ఎం స్కూల్స్, రూం నెంబర్ 8, పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ కు ఎదురుగా, పార్వతీపురం మన్యం జిల్లా వారికి సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8500187124, 9701786751, 9160801497 ఫోన్ నంబర్లులో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల అకస్మిక తనిఖి



విశాలాంధ్ర-హుకుంపేట: ప్రతి విద్యార్థి ఒక్క మంచి ఉన్నత స్థాయి కి ఎదగాలని గోల్ పెట్టుకోని చదువు తెనే జీవితంలో బంగారు భవిష్యత్ ఉంటుందని పివో తిరు మాని శ్రీపూ జ తెలిపారు. గురువారం మండలం లోని సూకురు గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల అకస్మత్తుగా సందర్శించారు ముందుగా విద్యార్థులకు ప్రతి రోజు వంట చేసే పత్రాలు వంట గది జిసిసి అందిస్తున్న సరుకు లు స్టాక్ రూమ్ పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయు లు సమయ పాలన పట్టించి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధనలు చేసి వందశాంతం ఉతి ర్ణత సాధించే విధంగా ఉపాధ్యా యులు కృషి చేయాలని ఆమె తెలిపారు. పిల్లకు పునా ది స్థాయి నుంచి మంచి బోధన ఉపాధ్యాయులు అంది స్తే ఎటువంటి పోటీ పరిక్షలకు విజయం సాధించే అవకాశం ఉంటుదాని ఆ గౌరవం ఉపాధ్యాయుల కే దక్కుతుం దని ఆమె తెలిపారు. పిల్లలకు రాత్రి సమయంలోని కూడాను ఒక గంట వరకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేయా లని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రభుత్వం అమ లు చేసిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని లేని పక్షాన తగిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులను తనిఖీచేసిన సబ్ కలెక్టర్



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని తామరకండిగ్రామంలోని వెంకట సూర్య రైస్ మిల్లును, అప్పయ్య పేటలోని సత్య మోడరన్ రైస్ మిల్లును సబ్ కలెక్టర్ వైశాలి గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రికార్డులను, ధాన్యం నిల్వలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం రామవరం రైతు సేవా కేంద్రంను పరిశీలించారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ ప్రసన్న కుమార్ ఏఓ అవినాష్, ఇతర అధికారులు,మిల్లులయజమానులు, రైతులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలు పక్కాగా నిర్వహించాలి



విశాలాంధ్ర-పాలకొండ: ఉపాధి హామీ పనులను సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించాలని ఎంపీపీ బొమ్మాలి భాను పేర్కొన్నారు గురువారం మండల పరిషత్తు వెలుగు భవనములో సామాజిక తనిఖీ బృందం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు ప్రజలు ఉపాధి హామీ వేతనదారుడు నుంచి వచ్చిన ఫిర్యాదులను పక్కగా నమోదు చేసి గుర్తించాలని వాటిని త్వరత గతిన పరిష్కరించాలని సూచించారు ఎంపీడీవో వివి రంగారావు బొమ్మాలి సుధా ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గారపు వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, లక్కగూడ గ్రామనికి చెందిన గారపు వారి ఆహ్వానం మేరకు గురువారం నాడు గారపు వారి వివాహ మహోత్సవంలో పాల్గొని చి. సాయిరాం, చి.ల.సౌ గాయత్రి లనుఅక్షింతలు వేసి, నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, ఏఎంసి డైరెక్టర్ దివాకర్, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సార్‌మా గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించరూ



విశాలాంధ్ర-దేవీపట్నం : పోలవరం ప్రాజెక్టులో కొన్ని గ్రామాలు ముంపుకు గురి కాగా రంపచోడవరం -దేవీపట్నం ప్రధాన రహదారిలో మిగిలిపోయిన దామనపల్లి రాయవరం వి.రామన్నపాలెం ముసురుమిల్లి గిన్నెపల్లి వంటి రోడ్డు పాయింట్ గ్రామాలు ఇవే కాక ఆయా గ్రామాల నుంచి ఏదైనా వాహనం దిగి వెళ్లే నాలుగు పంచాయితీల లోని గ్రామాలకు బస్ సౌకర్యం లేక జనం అవస్థలు పడుతున్న పరిస్థితి. ఆదివారం నాడు రంపచోడవరం వారపు సంతకి ఇన్నీ గ్రామాల ప్రజలు బస్ సౌకర్యం లేక ఇతర వాహనాలు పై ఆధారపడి వెళుతుంటారు. ఆ క్రమంలో ఎన్నో ఇబ్బందులు చవి చూడటం పరిపాటి. ఒక్కోసారి వాహనాలు వల్ల రోడ్డు లోని మలుపులు కారణం గా ప్రమాధాలకి గురువుతున్నారు. ఎన్నిసార్లు తమకు బస్ సౌకర్యం కల్పించమని అధికారులను వేడుకున్న ఫలితం ఉండడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరంగా వెళ్లే 108కూడా రోడ్డు సదుపాయం లేక వెళ్లలేని దుస్థితి. రోగం వచ్చి ఆసుపత్రి కి వెళ్లాలంటే సకాలంలో వాహనాలు అందుబాటులో లేని పరిస్థితి. మారు మూల కాక పోయిన ప్రధాన రహదారి లోనైనా బస్ సౌకర్యం కల్పిస్తే గిరిజనులకు అన్ని విధాలా సౌకర్యం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

పలువురు ను పరామర్శించిన మాజీ ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర -కురుపాం: మండలం లోని బియ్యాలవలస కి చెందిన మండంగి అన్నపురాయుడు ,గుమ్మ పంచాయతీ కోనగూడకి చెందిన మాజీ సర్పంచ్ తోయక బాలయ్య కుమార్తె అనూష అకాల మరణం పొందిన వార్త తెలుసుకున్న మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి గురువారం సాయంత్రం వారి ఇళ్లు కు వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మరణానికి కారణాలు అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కల్పించారు. ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఏ అవసరం పడిన నేరుగా సంప్రదించాలని సూచించారు. ఎంపీపీ శెట్టి పద్మావతి, వైస్ ఎంపీపీ రంగారావు ,కురుపాం ఉపసర్పంచ్ షేక్ ఆదిల్ ,గుమ్మ సర్పంచ్ క్రిష్టారావు తదితరులు పాల్గొన్నారు.

పొట్లవాయిగూడెం గ్రామానికి పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-కూనవరం : పొట్లవాయి గూడెం గ్రామాన్ని పోలవరం ముంపు సర్వే నిర్వహించి నష్ట పరిహారం ఇప్పించాలని మడివి రవితేజ ఆధ్వర్యంలో గ్రామస్థులు చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. గత 1986, 2006, 2022 లో వచ్చిన గోదావరి వరద తమ గ్రామాన్ని ముంపునకు గురిచేశాయని, ప్రతీ సారి వచ్చే వరదలు కారణంగా గ్రామం చుట్టూ వరద ముంచి వ్యవసాయానికి, కూలీ పనులకు ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులు, భూములు, ఇండ్లు వరద ముంచిన ముంపు జాబితాలో చేర్చకుండా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆరోపించారు. ఇకనైనా అధికారులు వెంటనే సర్వే చేసి నష్ట పరిహారాన్ని అందించాలని కోరారు.

కూటమి ధర్మాన్ని తప్పకుండా పాటిస్తాం

విశాలాంధ్ర-దేవీపట్నం : తెలుగుదేశం పార్టీ కూటమి ధర్మాన్ని తప్పకుండా పాటిస్తుందని ఆ పార్టీ దేవీపట్నం మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు అన్నారు. కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పార్టీ ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుదని ఆయన అన్నారు.మండల అధ్యక్షులుగా పార్టీ పగ్గాలు చేపట్టాక పార్టీలో అందరిని కలుపుకుంటూ పార్టీ ని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నామని అందులో భాగంగా పార్టీని గ్రామ, పంచాయతీ, సచివాలయం కమిటీలు వేయడం ద్వారా పార్టీని బలోపేతంకు సంయుక్తంగా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే శిరీషా దేవీ ఆధ్వర్యంలో పార్టీ అన్ని విధాలా పటిష్టంగా పనిచేస్తుందని ఇందులో వర్గ విభేదాలుకు తావు లేకుండా అందరిని ఒకే తాటిపై నడిస్తుందని ఆయన అన్నారు.

ఎంపీపీ అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర-కొమరాడ : మండల బడ్జెట్ ఆమోదం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో 2025-2026 మరియు 2026-2027 ఎంపీపీ శెట్టి శ్యామల అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ముందుగా బడ్జెట్ వివరాలు వినిపించారు ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి శ్యామల మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి జరగాలి అంటే ఏడాదికి వచ్చిన ఖర్చులు రాబాడ్లు అంచనా విలువ కట్టుకోవాల్సిన అవసరం ఉందని వచ్చిన రాబడులతో మండలంలో ప్రతి పంచాయతీ అభివృద్ధి చేసుకోవచ్చని ఈ బడ్జెట్ ను ఈ బడ్జెట్ చివరి బడ్జెట్ కావటంతో ఎంపిటిసి సభ్యులందరూ అందరూ మండల అభివృద్ధి దిశలో ప్రయాణించాలంటే అన్నారు అనంతరం ఈ బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ కార్యక్రమంలో గౌరవ జడ్పిటిసి సభ్యురాలు ద్వారపురెడ్డి లక్ష్మి రెండవ వైస్ ఎంపీపీ నంగి రెడ్డి శరత్ ఇంచార్జ్ ఎంపీడీవో ఎస్ రమేష్ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు మంప పోలీస్ స్టేషన్ ప్రారంభించిన ఏఎస్పీ

విశాలాంధ్ర-కొయ్యూరు : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో నూతనంగా నిర్మించిన మంప పోలీస్ స్టేషన్‌ను చింతపల్లి సబ్ డివిజనల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ నవజ్యోతి మిశ్రా ప్రారంభోత్సవం చేశారు. ఈ మేరకు బుధవారం కొయ్యూరు లో నిర్మించిన దాదాపు రూ.2కోట్ల తో నిధులతో ఇక్కడ నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం చేసిన ఈ భవనాన్ని ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా చేతులమీదుగా ఈ నూతన భవనాన్ని ప్రారంభించారు. మూడేళ్ళ క్రితం ఈ భవనాన్ని నిర్మించ తలపెట్టిన మంప స్టేషన్ కు పక్క భవన నిర్మాణం పూర్తి కావటంతో దీనిని ఏ ఎస్పీ ప్రారంభించి పూర్తి స్థాయిలో వసతి సౌకర్యం కల్పించుకొనుటకు మార్గం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు,మంప ఎస్ ఐ శంకరరావు, కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ, స్థానిక పోలీస్, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలవాల్సిన డాక్టర్ అడ్డదారులు తొక్కుతారా...

- ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వరహాల గెడ్డ స్థలంలో కంచె నిర్మాణం చేసిన డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహన్ తీరుపట్ల ప్రజాసంఘాల ఆగ్రహం
- సబ్ కలెక్టర్‌కు పిర్యాదు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణ నడి బొడ్డున ఉన్న వరహాల గెడ్డ ఆక్రమణలపై వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఇప్పటికే అనేక ఆందోళనలు చేపట్టటం జరిగింది. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వరహాల గెడ్డ ఆక్రమణలపై చర్యలు చేపట్టారు. అందులో భాగంగా సర్వేనెంబర్ 410లో కొంత భాగాన్ని ఆక్రమణను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ట్రెంచ్ ఏర్పాటు చేశారు. సదరు ప్రభుత్వ స్థలంలో కొంతమంది వ్యక్తులు కంచె నిర్మాణం చేసి స్వాధీనం చేసుకోవడం గమనించిన వామపక్ష ప్రజాసంఘాల నాయకులు బుధవారం కంచెను తొలగించడం జరిగింది. దీనికి ప్రతిగా తొలగించిన కంచె స్థానంలో మరలా డాక్టర్ రామ్మోహన్ రావు మనుషులు కంచె ఏర్పాటు చేయడం, ప్రభుత్వ స్థలంలో మొక్కలు నాటడం పట్ల వామపక్ష ప్రజా సంఘాల నాయకులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేసారు. ఒక ప్రక్క ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ప్రయత్నిస్తుంటే ఆ సంకల్పాన్ని దెబ్బతీసే విధంగా డాక్టర్ రామ్మోహన్ రావు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు?. ఇప్పటికే మొక్కలు నాటే పేరుతో వరహాలు గెడ్డ స్థలాన్ని ఆక్రమించి కర్షక మహర్షి ఆసుపత్రి భవన నిర్మాణాలు చేపట్టినట్టు ప్రజలు భావిస్తున్నారని, అదే పద్ధతిలో ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిలో కూడా మొక్కలు నాటే ప్రయత్నం చేసి ఆక్రమణకు సిద్ధపడుతున్నట్లు అనుమానం కలుగుతుందని తెలిపారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన డాక్టర్ రామ్మోహన్ రావు ఇలా భూ ఆక్రమణలకు పాల్పడడం, అక్రమార్కులకు తోడ్పడే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు కొల్లి గంగునాయుడు, ఆర్వీఎస్ కుమార్, పోల ఈశ్వరరావు, టి. జీవ, పి. రంజిత్ కుమార్ తదితరులు విమర్శించారు. వరహాల గెడ్డ ఆక్రమణల నేపద్యంలో ఇటీవల ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములలో డా..రామ్మోహన్ రావు కంచె నిర్మాణం, మొక్కలు నాటడం, కర్షక మహర్షి ఆసుపత్రి భవన నిర్మాణాలు తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఆక్రమణలు తొలగించాలని గురువారం సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, రైతు కూలీ సంఘం, గిరిజన సంక్షేమ సంఘం తదితర సంఘాల ప్రతినిధులు పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే వరహాల గెడ్డ ఆక్రమణలపై క్రింది స్థాయిలో సిబ్బందిని నియమించి దర్యాప్తు చేపడుతున్నామని ఆక్రమణదారులందరికీ నోటీసులు పంపించి వివరణ కోరుతున్నామని, సబ్ రిజిస్ట్రార్ నుండి వివరణ కోరామని తెలిపారు. ఈ విషయంలో కూడా చర్యలు చేపడతామని ప్రభుత్వ స్థలంగా గుర్తించిన స్థలంలో ప్రభుత్వమే శాశ్వత కంచెను ఏర్పాటు చేసి స్థలాన్ని రక్షించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజాసంఘాల నాయకులు గొర్లి వెంకటరమణ, బి.వి రమణ, కె. రామస్వామి, పి. సంగం, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వినూత్న సేవ కార్యక్రమం హెల్పింగ్ హ్యాండ్స్ : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నిరాటంకమైన వైద్య సహాయం అందించేందుకు హెల్పింగ్ హ్యాండ్స్ అనే పేరుతో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందన్నారు. ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ నవంబర్ 27వ తేదీ గురువారం ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. జిల్లాలోని వైద్య అవసరాలను ప్రజల అందరికీ అందించే విధంగా ఉండేందుకు ఇది ఒక సేవా దృక్పదమైన ఆలోచన, ఈ కార్యక్రమములో భాగంగా ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతీ రోగికి పూర్తి సహాయం అందించేందుకు వారికి ఒపీ తీసుకోవడం నుండి వైద్యుని వద్దకు తీసుకువెళ్లడం, వైద్యులు సూచించిన ల్యాబ్ పరీక్షలు చేయించుకోవడానికి డయాగ్నోస్టిక్ సెంటర్ కు తీసుకు వెళ్ళడం, అవసరమైన మందులు ఇప్పించడం, పూర్తిగా కోలుకొని ఇంటికి వెళ్లేవరకు పూర్తి బాధ్యత వహించడానికి ప్రతీ రోగికి ఒక వాలంటీర్ను సంపూర్ణ బాధ్యత వహించేలా ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దారు. ప్రతీ జిల్లా వాసికి సరైన సమయంలో సరైన వైద్యం అందకుండా వారు వెనుదిరిగి పోకుండా వారికి సహాయం పడే చెయ్యి అందించే విధంగా ప్రతీ ఒక్కరూ సేవా భావం ఉన్న యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు, రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంధ సేవకులకు పిలుపునిస్తూ అందరిలో మానవత్వపు విలువలను పెంచే ఈ వినూత్న కార్యక్రమానికి పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఆలోచనా విధానం ఒక కొత్త వరవడి ఈ యొక్క కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగ పరచుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలందరూ ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అయితే ఈ సేవకార్యక్రమంలో పాల్గొవాలనుకున్న ప్రతీ స్వచ్ఛంద సహాయకులు ముందుగా వారి యొక్క పేరు ఆసుపత్రి వద్ద నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు నోడల్ ఆఫీసర్ డా. ఆర్. శ్యామల 8333020050, ఆర్ఎంఓ డా. కె. శ్యామల 9985611002, మెడికల్ సూపరెంటెండెంట్ డా.వై.నాగశివ జ్యోతి 9640053245, డిసిహెచ్ఎస్ డా.జి.నాగభూషణ రావులను సంప్రదించాలన్నారు. హెల్పింగ్ హాండ్స్ అనే https://chat.whatsapp.com/JNKMnKyX2hN1z1YRV5PgCY?modeRhqrt%3 వాట్సాప్ లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

విద్యార్థులకు కానిస్టేబుల్, కవి, రచయిత కేశబోయిన ప్రసాద్ మోటివేషన్ క్లాస్

విశాలాంధ్ర-ఎటపాక : క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాల అధిరోహణకు దోహద పడుతుందని, విద్య తోనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని పోలీస్ కానిస్టేబుల, కవి రచయిత కేశబోయిన ప్రసాద్ అన్నారు. ఎటపాక మండలం గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి, చదువులో ఉత్తమ ప్రతిభ కనపరిచేందుకు ఏ విధంగా సిద్ధ పడాలో ప్రసాద్ వివరించారు. మంచి ఆలోచనలే ఉన్నతంగా నిలిచేలా దోహద పడతాయని గుర్తు చేశారు. విద్యార్థులు చదువుతో పాటు, సామాజిక, సాంఘిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చరవాణి కి బానిసలు కావడం వల్ల భవిష్యత్తు కోల్పోతారన్నారు. నిరంతరం లోపాలు సరిచేసుకుంటూ సన్మార్గంలో వెళ్లాలన్నారు. చెడు వ్యసనాల ప్రభావం జీవితంపై పడుతుందన్నారు. మంచి స్నేహితులను ఎంచుకోవాలని తద్వారా అన్నీ విషయాల్లో రాణిస్తారన్నారు. స్థానికంగా గౌరీదేవిపేట గ్రామస్తుడు కావడంతో ప్రసాద్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అవగాహన సదస్సు నిర్వహించారని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మీ, అర్జున్, సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, అనిత సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నుగుమామిడిలో రైతన్న మీకోసం కార్యక్రమం

విశాలాంధ్ర-గంగవరం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజగవర్గం గంగవరం మండలం మొహనపురం పంచాయితీ లో నుగుమామిడి గ్రామం రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు రైతన్న... మీకొసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గంగవరం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి కావలసిన పనిముట్లు ప్రతి ఒక రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ సూపర్ సిక్షు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సక్రమంగా స్వదినియోగం చేసుకోవలని తెలిపారు. ప్రతి ఒక రైతు కుటుంబాల్లో ఇంటీంటికీ వెళ్లి సర్వే చేయాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యమానికి ఎక్స.జడ్పీటీసీ ఎం.వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బొగ్గుల అబ్బాయిరెడ్డి, బూత్ ఇంచార్జీ బొగ్గుల సత్తిబాబు, మూర్లరామిరెడ్డి. బూత్ ఇంచార్జీ సుంకపు.నూకరెడి తదితర కార్యకర్తలు,నాయకులు మరియు రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రంప చోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ప్రకటన చారిత్రాత్మకం

- సేవలు ప్రజలకు మరింత చేరువ - వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

విశాలాంధ్ర-ఎటపాక : రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ప్రకటన చారిత్రకంమని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు పేర్కొన్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు సహాకరించిన నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి, సీఎం చంద్రబాబు ధన్యవాదములు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవి చొరవతో జిల్లా సాధించమన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో పాలనా సౌలభ్యం అందుబాటులోకి వస్తుంది. సేవలు కూడా ప్రజ లకు మరింత చేరువ కావడానికి అనుకూలంగా ఉంటుంది. ప్రభుత్వం, అధికారులు బాధ్యతాయు తంగా పనిచేస్తారు. వ్యవస్థలు పటిష్టంగా పనిచే యడానికి ఆస్కారం ఏర్పడుతుంది. అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. కలెక్టర్, జిల్లా అధికారుల పర్యవేక్షణ వుంటుంది. సమస్యలు వేగంగా పరిష్కారం అయ్యే అవకాశం ఎక్కువ. వ్యాపారాలు పెరిగి ప్రజల జీవన విధానంలో మార్పులు వస్తాయనీ అభిప్రాయం ప్రకటనలో తెలిపారు.

పాత్రికేయుల సంక్షేమానికి కృషి

- మీడియా సిబ్బంది, కలెక్టరేట్ కుటుంబాలకు ఉచిత కంటి పరీక్షలు
- కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో పని చేసే ప్రింట్ & ఎలక్ట్రానిక్ పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పాత్రికేయులకు ఉచిత కంటి పరీక్షల శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులు నిరంతరం పని ఒత్తిడితో ఉంటారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని సూచించారు. అందుకే పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నిపుణులైన కంటి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కంటి చూపు పరీక్షలు, ఇతర దృష్టి సంబంధిత సమస్యలను గుర్తించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పించారు. ?సామాజిక బాధ్యతలో భాగంగా, ప్రజలకు నిరంతరం సమాచారం అందించే మీడియా సిబ్బంది, పరిపాలనలో భాగమైన కలెక్టరేట్ కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం

- జీ.కే వీధి తహసిల్దార్ అన్నాజీరావు

విశాలాంధ్ర-జీకే విధి : మండలంలో 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో రద్దీ తగ్గించేందుకు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు కొత్తగా 11 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో దీనిపై సూచనలు సేకరించేందుకు మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తహసిల్దార్ హెచ్.అన్నాజీ రావు అధ్యక్షత వహించారు.మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు హాజరై కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి తమ అభిప్రాయాలు,సూచనలు వెల్లడించారు.తహసిల్దార్ అన్నాజీ రావు మాట్లాడుతూ ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించడం,పారదర్శక ఎన్నికల నిర్వహణ మా ప్రధాన లక్ష్యంమని కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ప్రతి పార్టీ సూచనల్ని పరిగణనలోకి తీసుకుంటాంమని జీ.కే వీధి రెవెన్యూ తాసిల్దార్ అన్నాజీ రావు తెలిపారు.